జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 5 జూన్ 2025 పేజీలు : 10

# భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి




భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని బుధవారం వేంపాడ్ గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సు నిర్వహించారు.

## అసమానతలు లేని సమ సమాజం

# ఎర్రజెండా ద్వారానే సాధ్యం



పెట్టుబడిదారులు, దోపిడీదారుల వలన సమాజంలోఅసమానతలు విపరీతంగా పెరిగిధనికులు మరింత ధనికులుగా, పేదవాళ్లు మరింత పేద వాళ్లుగా మారి ఆర్థిక అంతరాలు పెరిగిపోయి పేదరికం సమాజంలో విలయతాండవం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆరోపించారు. మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో బుధవారం జరిగిన మిర్యాలగూడ మండలం సిపిఐ మహా సభలో ఆయన మాట్లాడు తూ పేదరికం పెరగడం పెట్టుబడి దారి వ్యవస్థ యొక్క లక్షణం. అసమాన తలను పెంచి పోషిస్తుందని ఈ విధానాలకు ప్రత్యామ్నాయంగా



# శ్రీ సంతోషిమాత దేవాలయంలో బ్రహ్మోత్సవం

దేవాలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు కరపత్ర ఆవిష్కరణ

## లక్ష్యాన్ని మించి

# కొనుగోలు

## జిల్లాలోనే మొదట ప్రారంభం

## రైతులకు వేగంగా చెల్లింపులు

## 369 కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి



**నల్లగొండ**

యాసంగిలో ప్రభుత్వ కేంద్రాలకు ధాన్యం వెల్లువలా వచ్చింది. ప్రభుత్వం ఈ సీజన్‌లో 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం పెట్టుకోగా.. ఇప్పటివరకు 5.97 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ధాన్యం కొనుగోళ్లలో జిల్లా రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిచింది. ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభమైన యాసంగి కొనుగోళ్లు డిండి మండలం మినహా జిల్లా వ్యాప్తంగా అంతటా ముగిసాయి. డిండి మండలంలో కోతలు ఆలస్యంగా ప్రారంభం కావడంతో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోంది. అక్కడ ఆరు కేంద్రాలు తెరిచి ఉన్నాయి. బుధవారంతో అక్కడ కూడా కొనుగోళ్లు పూర్తికానున్నాయి. నల్లగొండ జిల్లాలో వరి కోతలు మార్చి రెండో వారంలోనే ప్రారంభం కావడంతో ధాన్యం అప్పటికే పెద్ద ఎత్తున కేంద్రాలకు వచ్చింది. దీంతో మార్చి 24వ తేదీన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి - మిగతా 2లో

# శ్రీ సంతోషిమాత దేవాలయంలో బ్రహ్మోత్సవం

**దేవాలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు కరపత్ర ఆవిష్కరణ**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 04(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో విఘ్నేశ్వరుని మానస పుత్రిక శ్రీ సంతోషిమాత అమ్మవారి బ్రహ్మోత్సవం నేడు(గురువారం) ఒక్కరోజు అత్యంత వైభవపేతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయ ప్రాంగణంలో 30వ వార్షికోత్సవ కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 1995 జూన్ 8న సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ సంతోషిమాత అమ్మవారిని జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం పీఠాధిపతులు శ్రీ అభినవొద్దండ నృసింహ భారతి మహాస్వామి కరకమలములచే ప్రతిష్టించుకొని 30 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా



ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఉదయం 6 గంటలకు దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సంతోషిమాత, శ్రీ సత్యసాంబశివుడు, శ్రీ లక్ష్మీ గణపతి, క్షేత్రపాలక ఆంజనేయస్వామి, సంతాన నాగదేవత, మానసా దేవి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకము, ఉదయము 7.45 నిమిషములకు కలశ స్థాపన, ఉదయం 10 గంటలకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకము గా సామూహికంగా కుంకుమార్చన, పసుపు కొమ్ముల పూజ, గాజుల పూజ, పుష్పార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవం సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి, రుద్ర, లలిత హెూమం తోపాటు మహా పూర్ణాహుతి, శ్రీ సంతోషి మాత అమ్మవారికి త్రిభువన మహా సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించి అనంతరం భక్తులందరికీ



అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవస్థానం ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు,పబ్బ ప్రకాశరావు ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, అన్నదాన నిర్వాహకులు దేవర్శెట్టి సోమయ్య, కమిటీ సభ్యులు గోపారపు రాజు, మహంకాళి ఉపేందర్, దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ భక్తులు కారం శెట్టి అంజయ్య, యాద గురునాథం, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

**తుంగతుర్తి వ్యవసాయ శాఖ నూతన ఏ డి ఏ గా ఎల్.రమేష్ బాబు**



**తుంగతుర్తి, జూన్ 4, (ప్రజా జ్యోతి):** కల్తీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని తుంగతుర్తి వ్యవసాయ శాఖ ఏడీఏ ఎల్.రమేష్ బాబు అన్నారు. తుంగతుర్తి మండల నూతన ఏడిఎగా పదవి బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఈయన గద్వాల జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. మండల వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేస్తూ ఇక్కడ ఇంఛార్జ్ ఏడీఏగా బాలకృష్ణ పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులు ప్రభుత్వం గుర్తింపు పొందిన దుకాణాల్లోనే ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదు తీసుకొని భద్రపరుచుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలతో భూసారం దెబ్బతింటుందన్నారు. అనంతరం ఏడీఏ రమేష్ బాబును కార్యాలయ సిబ్బంది, ఎరువుల డీలర్లు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఏవోలు, ఏఈవోలు, డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల వ్యర్థాలను వృధాగా పడేస్తే చర్యలు తప్పవు

**- మున్సిపల్ కమిషనర్ ఎం డి యూసుఫ్**



**మిర్యాలగూడ,జూన్ 04,( ప్రజాజ్యోతి ):**మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గాలో బుధవారం బక్రీద్ నమాజ్ కోసం పారిశుద్ధ్య, తదితర ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ పరిశీలించారు. ఈద్గాప్రార్థనలప్రాంతాన్నిశుభ్రపర్చాలని, అదేవిధంగా గతసంవత్స రం బక్రీద్, రంజాన్ ఏర్పాట్లు ఏ విధంగాచేశారో అదేవిధంగా ఏర్పాట్లు చేయాలని ఆయనకోరారు. బక్రీద్ సందర్భంగా గొర్రెలు, పొట్టేలు తదితర పశువుల ను ఖుర్బానీ చేసే సంద ర్భంగా వెలువడే వ్యర్థాల ను ఎక్కడ బడితే అక్కడ, మురుగు కాలువల్లో వేయ వద్దని కోరారు. మున్సిపల్ చెత్తా వాహనాలు వస్తాయ ని వాటిలో వ్యర్థాలు వేసి పరిశుభ్ర వాతావరణానికి సహకరించాలని కోరారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టిపిఎస్ అంజయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఎండి. మాజిద్,ఎంఎ.సలీం ఖాద్రీ, నాయకులు ఎంఎ. సమీఖాద్రీ ఎండి. సాజిద్, అమీర్ షరీఫ్, వసీం షరీఫ్, ఎండి. యూనుస్తదితరులున్నారు.

## ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

**-డాక్టర్. ఎన్ లింగయ్య**

**నిడమనూరు, జూన్ 04(ప్రజాజ్యోతి):** ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని డాక్టర్. ఎన్ లింగయ్య అన్నారు.బుధవారం మండలంలోని వెనిగండ్ల గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు " అనే కార్యక్రమాన్ని కంపసాగర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎన్ లింగయ్య హాజరైయ్యారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులు పంటల సాగులో శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించాలని కోరారు.నేరుగా విత్తే వరి సాగు వల్లన కలిగే లాభాలను వివరించారు.అనంతరం శాస్త్రవేత శ్రీధర్ మాట్లాడుతూ యూరియా వాడకం, రసాయన మందుల పిచికారి, పంట అవసరాల కొనుగోలులో రషీదులను భద్రపారుచుట,



సాగు నీటి సద్వినియోగం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల పై రైతులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా వానకాలంలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని నిడమనూరు వ్యవసాయ ఏవో మునికృష్ణ అన్నారు. పంట మార్పిడీ, ప్రత్యామ్నాయ పంట లద్వారా భూసారం పెరుగుతుందన్నారు. అధిక దిగుబడులిచ్చే విత్తనాలు ఎంపిక చేసుకోవడంతో అధిక లాభాలు పొందవచ్చన్నారు. అవగాహన సదస్సులో రైతులు వెనిగండ్ల పిఏసిఎస్ డైరెక్టర్ పోలే రవి,అభ్యుదయ రైతులు గోపాల్, నరేందర్, రైతులు, తదితరులు పాల్గోన్నారు.

## అడ్డదిడ్డంగా లక్ష్మీపురం రహదారి రోడ్డు



**కోదాడ టౌన్, జూన్ 4 ( ప్రజా జ్యోతి):** పట్టణ పరిధిలోని లక్ష్మీపురం గ్రామ రహదారి గుంతలు బ్రతుకుల మయంగా మారింది..దీంతో లక్ష్మీపురం గ్రామానికి కాలనీకి వెళ్లాలంటే పాదచారులకు వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందికరంగా మారి బండ్లు అదుపుతప్పి క్రిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా ముత్యాలమ్మ గుడి వద్ద మురుగునీరు కాలువ గుంతల ద్వారా ప్రవహిస్తూ నడిచి వెళ్లే వారిపై వాహనదారుల తొక్కిడితో అపరిశుభ్రంగా మారుతుంది. ప్రధాన రహదారి పొడుగునా ఇలా గుంతలు గతుకులతో ఉండటం ఆటోలు సైతం ఎక్కించుకొని పరిస్థితి దయచేసి సత్వర పరిష్కారానికి మున్సిపల్ అధికారులకు వినతి.

## తొలి, రెండవ రోజు 73 దరఖాస్తులు




**నాంపల్లి,జూన్,04(ప్రజాజ్యోతి):తెలంగాణ** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సులు మండలంలో మంగళవారం చేపట్టిన భూ సమస్యల దరఖాస్తులు నాంపల్లి పట్టణ కేంద్రంలో 07, తిరుమలగిరిలో 08 రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించగా, బుధవారం లింగోటంలో 22, కేతేపల్లిలో 36 రెవెన్యూ సదస్సులకు మొదటి, రెండవ రోజు కలిపి 73 దరఖాస్తులను రైతులు సమర్పించినట్లు మండల తహశీల్దార్ గూగులోత్ దేవ సింగ్ పేర్కొన్నారు. రెవిన్యూ సదస్సులు జూన్ 3 నుండి 20 వరకు జరుగుతాయని, రైతులకు ధరణి లో ఉన్న భూ సమస్యలను చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ వెంకన్న, దరఖాస్తులను రైతుల నుంచి స్వీకరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ విజయ ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు రేషన్ కార్డులను సరెండర్ చేయాలి

**-తహసిల్దార్ నాగార్జున రెడ్డి**

**హుజూర్ నగర్ జూన్ 04 (ప్రజా జ్యోతి)** నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన ప్రభుత్వ ఉద్యోగస్తులు తమ రేషన్ కార్డులను అధికారులకు అందజేయాలని హుజూర్ నగర్ తహసీల్దార్ నాగార్జున రెడ్డి కోరారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు మాత్రమే అందాలని అన్నారు.కావున ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు స్వచ్ఛందంగా తమ రేషన్ కార్డులను వదులుకోవాలన్నారు. భార్యాభర్తలలో ఏ ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగస్తులైనా,వారు రేషన్ కార్డును కలిగి ఉండకూడదని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల



కుటుంబ సభ్యులు తమ రేషన్ కార్డును సరెండర్ చేయకుండా, సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి







**-నిడమనూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య**

**నిడమనూరు,జూన్ 4 (ప్రజాజ్యోతి) :** భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య అన్నారు. బుధవారం వేంపాడ్ గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో లేని అనేక అంశాలను భూభారతి చట్టంలో చేర్చినందున భూ సమస్యల పరిష్కారం సులువు అవుతుందని అన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తేవడం జరిగిందన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన రైతులు పలు ఇందులో మిస్సింగ్ సర్వే నెంబర్ 13, పెండింగ్ మ్యుటేషన్- 9,డిఎస్ పెండింగ్ - 2,విస్తీర్ణం సవరణ 1 ,భూమి స్వభావం- 1,ఆధార్ చేంజ్- 1, పిఓబి రిమూవల్ - 1 ,అసైన్ మెంట్ 79,ఇనాం 1,ఫౌతి 4, ఇతర- 13 ఉదరఖాస్తులు అందాయి. ఈకార్యక్రమంలో ఆర్ ఐ లు సందీప్, రాజిరెడ్డి , సీనియర్ అసిస్టెంట్ టివి మోహన్ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ హఫీజ్,బి సైదులు, జే.ఈశ్వర్ ,బి.ఆంజనేయులు, సిహెచ్ జనార్ధన్, అనిల్,రెవిన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12 నుండి 17 వరకు 'అమ్మ మాట



**అంగన్వాడి బాట '**

**సిడిపిఓ రేఖల మమత**

**మిర్యాలగూడ,జూన్ 04,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఈ నెల 12 నుండి 17 వరకు అంగన్వాడిలలో చిన్నారు లను చేర్పించేందుకు 'అమ్మ మాట - అంగన్వాడి బాట 'కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి రేఖల మమత తెలిపారు. బుధ వారం విలేఖరులతో మాట్లాడుతూ 3 సంవత్స రాల పైన పిల్లలను ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ తరగతిలో చేర్పించేందుకు అంగన్వాడిబాట నిర్వహి స్తున్నట్టు ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ముఖ్యమైన భాగమని సమాజం గుర్తించాలని కోరారు. ఇందుకుప్రభుత్వం ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ మెటీరియల్ సరఫరా అయ్యిందని ఆమె తెలి పారు.12న స్వయం సహాయక సంఘాలు, పాఠశాలలఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాపతినిధులు, పిల్లల తల్లిదండ్రులుతదితరులతో ర్యాలీ అనంతరం సమావేశం, 13న రెండు న్నర సంవత్సరాల పిల్లల ను గుర్తించి చేర్పించేందుకు తల్లిదండ్రులను కలిసి ఒప్పించడం,ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసు కున్న పిల్లలకు గ్రాడ్యుయే షన్ ధృవీకరణ పత్రాలు ఇవ్వడం,14న మొక్కలు నాటడం,వంటగది శు భ్రపరచడం, 16న అక్షరాభ్యాసం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ టైం టేబుల్, ప్రాముఖ్యత పిల్లలకు తెలియ చేయడం జరుగు తుందని ఆమె తెలిపారు.

## తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కార్యక్రమం



**చిట్యాల జూన్ 04(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల పట్టణంలో మున్సిపాలిటీ తీసుకున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మూడవరోజు ఆరో వార్డు నందు తడి చెత్త పొడి చెత్త వేరు చేయు కార్యక్రమం పై అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ డి శ్రీను హాజరై మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గృహ వాణిజ్య వ్యాపార సంస్థలో చెత్తను తడి పొడి హానికరమైన చెత్తను వేరు చేసి ఇవ్వాలని అన్నారు వీధుల్లో సంచరించే కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని పెంపుడు వేయించాలని అన్నారు. మున్సిపాలిటీలో సరఫరా చేస్తున్న నీటిని పరీక్ష చేయడం జరిగింది. నిరుపేద మహిళలను గుర్తించి స్వయం సహాయక గ్రూపుగా ఏర్పాటు చేసి మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. చిరు వ్యాపారాలు చేసుకుని వారిని గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘాలు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు తీసుకోవడం జరిగింది. వ్యాపార సంస్థల గుర్తించి ట్రేడ్ లైసెన్సులను వసూలు చేయడంతో పాటు రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని శిధిలావస్థలో ఉన్న కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాల కు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ సుజాత ఫాతిమా, ఏ ఇ డి గౌతమ్ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం శ్రవణ్ ,టిఎంసి సరిత,వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**




**భూదాన్ పోచంపల్లి, జూన్ 04 (ప్రజాజ్యోతి)** ఈ నెల 9,10,11 తేదీల్లో యాదగిరిగుట్ట పట్టణంలో లోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు. గ్యాస్ సబ్సిడీ తగ్గించి బ్యాంకులో డబ్బులు వేస్తామని చెప్పి మెల్లగా మెల్లగా సబ్సిడీని ఎత్తివేసి గ్యాస్ ధర పెంచారని విమర్శించారు. ప్రతి ప్రభుత్వ రంగ సంస్థను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అమ్ముతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దేశంలో జీవిస్తున్న ఏ వ్యక్తి కూడా సంతోషంగా లేరని భయంతో బతుకుతున్న పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని తమకున్న హక్కులు అడిగినా..? ప్రశ్నించిన..? నిర్బంధాన్ని ప్రయోగిస్తూ దాడులు చేస్తున్నారని వాపోయారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. ప్రధానంగా రైతాంగానికి రుణమాఫీ ప్రకటించి నేటికీ ఇంకా 40 శాతం మంది రైతాంగానికి రుణమాఫీ కాలేదని అన్నారు. రైతు భరోసా కూడా నేటికి అందరికీ అందలేదని, పోచంపల్లి మండలానికి మొత్తమే రాలేదని రైతు భరోసా విషయంలో ఇంకా ఒక స్పష్టమైన వైఖరి కూడా ప్రభుత్వం దగ్గర లేదని విమర్శించారు. ఈ క్లాసులను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు యం. సాయిబాబు, ఎస్. వీరయ్య , సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, యండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర నాయకులు సోమయ్యలు బోధిస్తారని నర్సింహ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కమిటీ సభ్యులు నెలికంటి జంగయ్య, పట్టణ కమిటీ సభ్యులు కోడే బాల్ నర్సింహ, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పొన్నమోని కృష్ణ, బేతి కమలమ్మ, మండల పట్టణ నాయకులు కోట భూపాల్ రెడ్డి, కోట పాండురంగారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, పి. రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ఘాతం తో పాడిగేదే మృతి



**సూర్యాపేట రూరల్,జూన్ 04(ప్రజాజ్యోతి):**విద్యుత్ఘాతంతో పాడిగేదే మృతి చెందిన ఘటన మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి లో బుధవారం జరిగింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొండ పిచ్చయ్య మేతకోసం వెళ్లి స్టాటర్ వైర్ తగిలి మృతి చెందినట్లు చెప్పారు.రూ.80 వేల వ్యయం కలిగిన పాడిగేదే మృతి చెందటంతో రైతు కుటుంబం బోరున విలపించింది.రైతును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## భూ సమస్యలు పరిష్కరించాటానికే రెవిన్యూ సదస్సులు

**-రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన**

**జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



**హుజూర్ నగర్, జూన్ 4 (ప్రజా జ్యోతి):** భూ సమస్యలను పరిష్కరించటానికే రెవిన్యూ సదస్సులను నిర్వహించటం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని టౌన్ హాల్ లో జరుగుతున్న రెవిన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకునేందుకు జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల ద్వారా రైతులు తమ సమస్యను ధరఖాస్తు రూపంలో సమర్పించాలని తదుపరి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సమస్య పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. భూభారతి చట్టం ఏప్రిల్ 14న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొనిరాగా ఆ తర్వాత మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి రాష్ట్రములోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్ గా , రెండో దశలో మే 5 నుంచి జిల్లాకి ఒక మండలం పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా గరిడేపల్లి మండలంలో 11 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దగఖాస్తులని స్వీకరించామని తెలిపారు. ఆ ధరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. రేవూరు, మేళచెర్వు గ్రామంలోని రేషన్ దుకాణాలు తనిఖీ చేసి ప్రజలు ఇబ్బందిపడకుండా సన్నబియ్యం పంపిణి చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. తదుపరి మేళ్లచెరువులోని శ్రీనివాస సాయి శివయ్య రైస్ మిల్లుని, అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో శ్రీనివాసులు, తహసీల్దార్ లు రాజేందర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, ఆర్ ఐ లు సుశీల, మోషీన్ బాబా, జానకిరాంరెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు

**- పేద ప్రజలకు ఇల్లు కట్టించి రుణం తీర్చుకుంటా**

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్,జూన్ 4 ( ప్రజా జ్యోతి ):** అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన చౌటుప్పల్ మున్సిపాలిటీ, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణ పురం మండలాల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణి కార్యక్రమం లో ఎమ్మెల్సీ నేలికంటి సత్యం, కలెక్టర్ హనుమంతరావు తో కలిసి లబ్ధిదారులకు అయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ పత్రాలు పంచడం సంతోషంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే భాద్యత నాది భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం లో దళిత బంధు, రెండు పడకల



ఇండ్లు తమ పార్టీ వాళ్ళకే ఇచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పార్టీలకతీకంగా పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇండ్ల కు సరిపోవన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. మునుగోడు నుండి అధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు అందరికీ ఇల్లు కట్టించి మీ ఋణం తీర్చుకుంటానన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు పలువురు మాట్లాడుతూ.... గత 10 సంవత్సరాల కాలంగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు మంజూరు కాలేదని, ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి



రాజగోపాల్ రెడ్డి సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి,ఏఎంసీ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య,చౌటుప్పల్,సంస్థాన్ నారాయపురం ఎంపీడీఓలు బి.సందీఫ్ కుమార్,కే.ప్రమోద్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,పబ్బు రాజు గౌడ్, సూర్య నరసింహా గౌడ్,బోయ దేవేందర్,రాచకొండ భార్గవ్, బక్క శ్రీనాథ్, వరకాంతం జంగారెడ్డి,కొలను శ్రీనివాస్ రెడ్డి,సురుగు శ్రీనివాస్, పన్నాల రాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరి పిల్లలను మన ఊరి బడిలో చేర్పించాలి



**నాంపల్లి,జూన్,04(ప్రజాజ్యోతి):తెలంగాణ** రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 5 వరకు మన ఊరి పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించాలనే ఉద్దేశంతో ప్రచార జాతను నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రచార జాతలో భాగంగా బుధవారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించి, గ్రామస్తులను, తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల గురించి అవగాహన కల్పించారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న, ఉపాధ్యక్షురాలు కొండమీది కృష్ణవేణి,కోశాధికారి రాస మల్ల శ్రవణ్ కుమార్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ మండల కన్వీనర్ యాదయ్య, సైదులు,రవి, వేలాద్రి, చింతపల్లి బాధ్యులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలో గెలిచిన వారికి ట్రోఫీని అందజేసిన గరిక సత్యనారాయణ.



**రామన్నపేట జూన్ 04 ప్రజా జ్యోతి.** స్థానిక రామన్నపేట లోతుకుంట క్రీడా మైదానంలో గత 20 రోజుల నుంచి నిర్వహించిన గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఈరోజు ఫైనల్ మ్యాచ్ జరిగింది మ్యాచ్లో ఉత్త టూరు టీం విన్నర్స్ గా ట్రోపీని గెలుచుకొని 50 వేల ప్రైజ్ మనీని కైవసం చేసుకుంది రన్నర్అప్ గా రామన్నపేటకు చెందిన స్పాట్టర్న్ టీం ద్వితీయ బహుమతి గెలుచుకొని 25 వేల ప్రైజ్ మనీని కైవసం చేసుకుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గరిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిక సత్యనారాయణ పాల్గొని మరియు ప్రైజ్ మనీని అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రికెట్ అభిమానులు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయంపై అవగాహన సదస్సు ఏర్పాటు

**నేరేడుచర్ల జూన్ 4 (ప్రజా జ్యోతి)** నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామంలో కేంద్ర ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వ శాస్త్రవేత్తలు డా . సిహెచ్ పద్మావతి మేడం మరియు కెవికె గడ్డిపల్లి యొక్క శాస్త్రవేత్తలు డా. డి. నరేష్ మరియు వ్యవసాయ శాఖ డా. షేక్ జావేద్, ఏఈఓ నిర్మల ఆధ్వర్యంలో రైతులకు - సాగులో సలహాలు సూచనలు మరియు సాగులో ఇతర సమస్యలు తెలుసుకోవడానికి రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వరిలో సమగ్ర సస్యరక్షణ పాటించాలి సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటిస్తే వరిలో చీడ పీడల ఉధృతి తగ్గించవచ్చని భారతీయ వరి పరిశోధన సంస్థ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సి. హెచ్. పద్మావతి తెలిపారు. అలాగే వరి పైరులో ఆశించు



దోమ, కాండం తొలుచు పురుగు అగ్గితెగులు, ఎండాకు తెగులు, పొట్టకుళ్ళు యాజమాన్య పదత్తుల గురించి వివరించారు . వారి సంస్థ రూపొందించిన రైస్ క్లినిక్ యాప్ గురించి తెలిపారు. వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు అలాగే తక్కువ ఖర్చు తో అధిక దిగుబడి సాదించుటకు వీలుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినయోగించుకోవాలని తెలిపారు .

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 04, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండలం అల్లం దేవి చెరువు గ్రామంలో గుండు పాండు గౌడు కు 60 వేల



రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును టిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు సుర్వి లింగస్వామి గౌడ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా లింగస్వామి గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రోత్సాహంతో, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి రిప్రజెంటేషన్ తో, రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు అయ్యిందన్నారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చిన అండగా మేమున్నామని భరోసా ఇస్తున్నామన్నారు. గ్రామ అభివృద్ధికి తాము విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతయ్య, బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏర్పుల రమేష్, మాజీ కోఆప్షన్ డైరెక్టర్ సుర్వి శంకరయ్య, నాయకులు వినోద్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రవి గౌడ్, వెంకటేష్ గౌడ్, జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి,జూన్ 4 (ప్రజాజ్యోతి)** భూ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ భారతి రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున రెవణపల్లి, జలాల్ పూర్ గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తేవడం జరిగిందన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులను



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు ఆర్ఐ వెంకట్ రెడ్డి అధికారులు రైతులు పాల్గొన్నారు.

## భీమనపల్లిలో బొడ్రాయి పోతరాజు ప్రతిష్టపన

**భూదాన్ పోచంపల్లి, జూన్ 04 (ప్రజాజ్యోతి)** మండలంలోని భీమనపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో హవనము యంత్ర ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట,



పోతరాజు ప్రతిష్ట బలి పూర్ణహుతి, హారతులు, తీర్థ ప్రసాదములు, జలాభిషేకము, బొడ్రాయికి మైలలు పోతరాజుకు మైలలు తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమ సమాజం ఎర్రజెండా ద్వారానే సాధ్యం

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**మిర్యాలగూడ, జూన్ 04,( ప్రజాజ్యోతి ):** పెట్టుబడిదారులు, దోపిడీదారుల వలన సమాజంలోఅసమానతలు విపరీతంగా పెరిగిధనికులు మరింత ధనికులుగా, పేదవాళ్లు మరింత పేద వాళ్లుగా మారి ఆర్థిక అంతరాలు పెరిగిపోయి పేదరికం సమాజంలో విలయతాండవం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆరోపించారు. మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో బుధవారం జరిగిన మిర్యాలగూడ మండలం సిపిఐ మహా సభలో ఆయన మాట్లాడు తూ పేదరికం పెరగడం పెట్టుబడి దారి వ్యవస్థ యొక్క లక్షణం. అసమాన తలను పెంచి పోషిస్తుందని ఈ విధానాలకు ప్రత్యామ్నాయంగా సమాజంలో అసమానతలు,దోపిడి పోవాలంటే అసమానతలు లేని, దోపిడీ లేని వ్యవస్థ రావాలంటే అది కమ్యూ నిస్టు పార్టీ పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. అసమానతలు లేని సమ సమాజ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం కోసం పోరాటం తప్పదని సోషలిజం సమ సమాజం కోసం అవిశ్రాంత పోరాటం సిపిఐ నిర్వహిస్తుందని పేదల తరపున కష్టజీవుల తరపున నిరంతరం ఉద్యమాలు నిర్వహించి అసమానతలు లేని సమాజం కోసం పేదల పక్షాన నిలబడి విప్లవ పోరాటాల చరిత్ర కమ్యూనిస్టుల సొంతమని , నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టు ఉద్యమాలలో ప్రజలు అధిక . సంఖ్యలో మరింత చైతన్యవంతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విధానాలను తిప్పి కొట్టాలని ఆయన కోరారు.దసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించుటకు కృషి చేయాలని కోరారు. మహాసభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ, దామరచర్ల, వేములపల్లి మండలాల కార్యదర్శులు ఎండి సయీద్, డి.లింగనాయక్, జిల్లా యాదయ్య, బిల్లా కనకయ్య, బంటు రాజేశ్వరి, రామలింగం, జి.యాదగిరి, పద్మ, శాంత, వలపట్ల వెంకన్న, జి మట్టయ్య, ముత్తు, జగన్ , సైదమ్మ , రమేష్ , రాములు, బి.మార్తమ్మ, అనిత, ఇద్దయ్య, సిహెచ్ రాములు, లక్ష్మీ, దనమ్మ ,రేణుక పాల్గొన్నారు. ముందుగా పార్టీ జెండాను పల్లా దేవేందర్ రెడ్డి ఎగురవేశారు.

## భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు



**అడ్డగూడూర్, జూన్ 4 (ప్రజా జ్యోతి)** అడ్డగూడూరు మండలం ఎమ్మెల్యే సామెల్ సొంత గ్రామమైన ధర్మారం గ్రామంలో బుధవారం నాడు రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సామెల్ మాట్లాడుతూ భూభారతి చట్టం భూ సమస్యల పరిష్కార మార్గానికి తీసుకొచ్చిందే నని, అన్నారు. ఈ చట్టం ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం భూభారత చట్టాన్ని అమలు చేస్తుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో రైతులు ఈ అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తమ భూముల యొక్క సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జోజి, పిఎసిఎస్సి చైర్మన్ నిరంజన్ రెడ్డి ఉపాధ్యక్షుడు చంద్రయ్య మోత్కూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి, డైరెక్టర్ విద్యాసాగర్ ఎమ్మార్వో శేషగిరిరావు ఎంపీడీవో శంకరయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

సామినేనినరేష్



**కోదాడ టౌన్,జూన్ 4 ( ప్రజా జ్యోతి):** ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ మున్సిపల్ మాజీ మూడో వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ అన్నారు మున్సిపల్ పరిధిలోని స్థానిక మూడో వార్డులో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడారు లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి వారు గత 40 సంవత్సరాలుగా అనేక గ్రామాలలో ఉచిత కంటి వైద్య శిబిరాల కార్యక్రమాలను ఇప్పటికే 2035 నిర్వహించారని తెలిపారు ఈ ఉచిత క్యాంపులో అవసరమైన రోగులకు ఉచితంగా ఓపి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికిఉచితంగా ఆపరేషన్ లను నిర్వహిస్తున్నారని అన్నారు కావున గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ క్యాంపు ఆర్గనైజర్ బాణాల వీరేంద్ర చారి ,విజన్ టెక్నీషియన్ బి స్వాతి, ఆనంద్, గ్రామ పెద్దలు మందరపు అనంతరాములు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**వలిగొండ జూన్04(ప్రజాజ్యోతి న్యూస్)** రైతులు భూసమస్యల పరిష్కారానికే నిర్వహించే భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం మండలంలోని నాగారం, చిత్తపురం గ్రామాలలో రెండవ రోజు సదస్సులు నిర్వహించారు, నాగారంలో కొనసాగుతున్న భూభారతి సదస్సులో కలెక్టర్ పాల్గొని రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకొని వారు ఇచ్చిన సందేహాలను, దారకాస్తులను స్వీకరించి సదస్సుల అనంతరం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పరిష్కారం చేస్తామని అన్నారు. రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించడానికే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తుందని అన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రెండవరోజు సదస్సులు రెండు గ్రామాలలో రైతుల ద్వారా నాగారంలో 15, చిత్తపురంలో 2 ఆర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ దశరథ, డిప్యూటీ తహశీల్దార్ పల్లవి, రెవెన్యూ అధికారులు మనోహర్, కర్ణాకర్ రెడ్డి, నాగేష్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



**చిట్యాల జూన్ 04(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల మండలం ఏపూర్ వనిపాకల గ్రామాలలో భూభారతి చట్టం అమలు పురస్కరించుకొని రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. భూ సమస్యలపై రైతులు ఏపూర్ గ్రామంలో 73 దరఖాస్తులు వనిపాకల గ్రామంలో 39 దరఖాస్తులు ఇవ్వడం జరిగింది.అనంతరము ఎమ్మార్వో జి కృష్ణ నాయక్ మాట్లాడుతూ భూభారతి చట్టం గురించి రైతులకు వివరించడం జరిగింది. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను దాదాపు తహాసిల్దార్ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని తెలిపారు. గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కొరకే భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో విజయ,ఆర్ ఐ లు అమర్నాథ్ రెడ్డి,జాని షరీఫ్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్,రమేష్ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలో గెలిచిన వారికి ట్రోఫీని అందజేసిన గరిక సత్యనారాయణ.




**రామన్నపేట జూన్ 04 ప్రజా జ్యోతి.** స్థానిక రామన్నపేట లోతుకుంట క్రీడా మైదానంలో గత 20 రోజుల నుంచి నిర్వహించిన గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఈరోజు ఫైనల్ మ్యాచ్ జరిగింది మ్యాచ్లో ఉత్త టూరు టీం విన్నర్స్ గా ట్రోఫీని గెలుచుకొని 50 వేల ప్రైజ్ మనీని కైవసం చేసుకుంది రన్నర్అప్ గా రామన్నపేటకు చెందిన స్పాట్టర్స్ టీం ద్వితీయ బహుమతి గెలుచుకొని 25 వేల ప్రైజ్ మనీని కైవసం చేసుకుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గరిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిక సత్యనారాయణ పాల్గొని మరియు ప్రైజ్ మనీని అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రికెట్ అభిమానులు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ ని కలిసిన యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం హర్షిని చంద్రశేఖర్.



**రామన్నపేట జూన్ 04 ప్రజా జ్యోతి.** ఎసిసి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కలిసిన మాజీరాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం హర్షిని చంద్రశేఖర్ గాంధీభవన్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ ని కలిసి పార్టీలో యువజన కాంగ్రెస్లో పని చేసిన వాళ్లకు అవకాశాలు ఇవ్వాలని వారిని కోరడం జరిగింది.

# జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి నాణ్యమైన విత్తనాల కిట్ల పంపిణీ




**అడ్డగూడూర్, జూన్ 4 (ప్రజా జ్యోతి)** అడ్డగూడూరు మండల కేంద్రములోని రైతువేదికలో జరిగిన విత్తనపు కిట్ల పంపిణీ కార్యక్రమానికి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు విత్తనపు కిట్లను పంపిణీ చేయడం జరిగింది. విత్తు కొద్ది పంట మరియు యధా బీజం తదా సస్యం అను సామెతలను ఉదహరిస్తూ అధిక దిగుబడులకు రైతులు నాణ్యమైన విత్తనాలను వాడాలన్నారు. ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లాల్లో "ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం" అనే కార్యక్రమంలో భాగంగా వివిధ మండల కేంద్రాల్లో సంబంధిత ప్రజా ప్రతినిధుల ద్వార రైతులకు నాణ్యమ్కెన విత్తనపు కిట్లను అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా 11,000 రెవెన్యూ గ్రామాల్లో, ప్రతి గ్రామానికి 3 విత్తన కిట్ల చొప్పున 33,000 విత్తనపు కిట్లను పంచడం జరిగిందన్నారు. జిల్లా రైతులకు 10 కిలోల ఖచీవీ-1638 సన్న వరి విత్తనపు వడ్లు, 3 కిలోల -385 పెసర విత్తనపు కిట్లను పంపిణీ చేసినట్లుగా చెప్పారు. ప్రతి గ్రామంలోని ఎంపిక చేసిన ముగ్గురు రైతులకు ఏదైనా ఒక విత్తనపు కిట్ ను అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిత్తలూరి సోమన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జోజి, కోటమర్తి గ్రామ మాజీ సర్పంచ్ చిప్పలపల్లి బాలు, జానకిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ననుబోతు సమ్మయ్య, మండల వ్యవసాయాధికారి పి.పాండురంగా చారి, వివిధ క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులైన దయాకర్, నవీనత మరియు అక్షరా, ల తో పాటు వివిధ గ్రామాల రైతులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని మించి కొనుగోలు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోనే మొదటి కొనుగోలు కేంద్రాన్ని నల్లగొండ సమీపంలోని ఆర్జాలబావి, ఆ తర్వాత తిప్పర్తిలో ప్రారంభించారు. ధాన్యం కొనుగోళ్లలో నల్లగొండ జిల్లా 2వ స్థానంలో నిలిచింది. జిల్లాలో 5.57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం పెట్టుకోగా.. ఇప్పటికే 5.97 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇంకా 600 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉంది. అంటే దాదాపు జిల్లాలో 6 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.

**రైతులకు వేగంగా చెల్లింపులు**

యాసంగి ధాన్యం కొనుగోళ్ల కోసం జిల్లా వ్యాప్తంగా 375 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాలో ఇప్పటివరకు 5.97 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో సన్నాలు 20,772 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 5,76,228 మెట్రిక్ టన్నులు ఉంది. మొత్తం 84,619 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశారు. వాటి విలువ రూ.1,375 కోట్లు కాగా ఇప్పటి వరకు రైతులకు రూ.1,296 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు.

369 కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి

జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా.. ఇప్పటి వరకు 369 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి. దేవరకొండ నియోజకవర్గంలో డిండి మండలంలో ఆరు కేంద్రాలు ఉన్నాయి. ఆయా కేంద్రాల్లో దాదాపు 600 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. అక్కడ మిగిలిన ధాన్యాన్ని బుధవారం కొనుగోలు చేసి ఆయా కేంద్రాలను కూడా మూసివేయనున్నారు.

## జలమండలి విస్తరణకు సన్నాహాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సేవలు అందిస్తున్న జలమండలి తన పరిధిని విస్తరించడానికి సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం ఔటర్ రింగ్‌రోడ్డు లోపలి ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న జలమండలి.. ఇకపై రాఖీఖీ వెలుపల ఉన్న ప్రాంతాలకూ నీటిని అందించేలా కార్యాచరణ రూపొందిస్తోంది. దీనిపై అధికారులు ఇప్పటికే ప్రాథమిక ప్రణాళికను సిద్ధం చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగ్‌రోడ్డు లోపల అభివృద్ధికి మార్గం సుగమం అవుతున్న నేపథ్యంలో జలమండలి పరిధిని విస్తరించడం ద్వారా భవిష్యత్ తాగునీటి అవసరాలను తీర్చవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ ఉన్న శంషాబాద్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, నార్సింగి, తుక్కుగూడ, పెద్దఅంబర్‌పేట, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, తెల్లాపూర్, తూంకుంట, అమీన్‌పూర్ మున్సిపాలిటీలు ఓఆర్‌ఆర్‌కు అటూఇటూ విస్తరించి ఉన్నాయి. వీటి పరిధిలోని కొన్ని గ్రామాలు ఔటర్ రింగు రోడ్డు వెలుపలా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో భారీగా రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు జరుగుతుండటంతో.. తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ మేరకు జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి ఇటీవల విస్తరణ ప్రణాళికపై అధికారులతో సమీక్షించారు.గోదావరి 2,3 దశల ప్రాజెక్టుకు త్వరలో శంకుస్థాపన చేయనున్నారు. రూ. 7360 కోట్లతో 20 టీఎంసీల గోదావరి జలాలు హైదరాబాద్ నగరానికి సరఫరా కానున్నాయి. ఇందులో 15 టీఎంసీలను నేరుగా తాగునీటి అవసరాలకు వినియోగిస్తారు. రెండేళ్లలో ఈ జలాలు అందుబాటులోకి రానుండటంతో.. దీనికి అనుగుణంగా కొత్త ప్రాంతాలకు నీటిని అందించేందుకు జలమండలి కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం జల మండలి 13.72 లక్షల కనెక్షన్లు కలిగి ఉంది. 1.30 కోట్ల జనాభాకు 550 ఎంజీడీల ( మిలియన్ గ్యాలన్స్ పర్ డే) నీటిని ప్రతి రోజూ సరఫరా చేస్తుంది. జలమండలి విస్తరణతో హైదరాబాద్ దాని పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన తాగునీటి సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆయా గ్రామాల ప్రజలు బోర్లు, ప్రైవేటు వాహనాల ద్వారా నీటికి కొనుక్కొని తాగుతున్నారు. జల మండలి విస్తరణతో ఎలాంటి తాగునీటి ఇబ్బందులు ఉండవని అధికారులు అంటున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**సూర్యాపేట టౌన్,జూన్ 04(ప్రజాజ్యోతి):**సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు పెన్నిదని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నమన్నారు. ఈ నేపథ్యంలో సూర్యాపేట మండలం 03,ఆత్మకూర్05, పెన్ పహాడ్04,చివ్వేంల06, సూర్యాపేట పట్టణం 20 మంది లబ్దిదారులకు మొత్తం 38 చెక్కులు 15 లక్షల 9500 రూపాయల విలువ చేసే చెక్కులను రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన రోజు నుండి ఇప్పటివరకు సూర్యాపేట నియోజకవర్గానికి మొత్తం 87 మంది లబ్ధిదారులకు 34 లక్షల 9500 విలువ చేసే చెక్కులు అందించామన్నారు.అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, చింతమల్ల రమేష్, తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ,దివ్య, మందాడి శేఖర్,నాగుల వాసు,మద్దెబోయిన శ్రీనివాస్, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, సిరివెళ్ల శబరినాథ్,అనంతుల యాదగిరి, మాద నవీన్, పందిరి మల్లేష్,గండూరి రమేష్, గద్దల శిరీష శేఖర్,అంతటి పాపయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ..

**తృటిలో ప్రాణాపాయం నుండి బయట పడిన వ్యక్తి.**



**నాగారం జూన్ 4 ప్రజా జ్యోతి.** నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామ పంచాయతీలో వ్యవసాయ బావుల వద్ద కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ ను బుధవారం రిపేర్ కి తరలించే క్రమంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల విద్యుత్ షాక్ తగిలి కన్నెబోయిన విజయ్ కుమార్ అనే వ్యక్తి తృటిలో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ప్రకారం కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ను విద్యుత్ శాఖ అధికారుల సమక్షంలో తొలగించి రిపేర్ పంపాల్సి ఉండగా అధికారులు తమకేం పట్టనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రైతులే స్వయంగా ట్రాన్స్ఫార్మర్ ను రిపేర్ కు తరలించడానికి వెళ్ళారు. అధికారులు అన్నీ కలెక్షన్లు తొలగించినామని చెప్పడంతో ట్రాన్స్ఫర్ పైకి వ్యక్తి వెళ్లి కలెక్షన్లు రిమూవ్ చేస్తున్నారా ప్రమాదవశాత్తు విద్యుత్ తగిలి కింద పడి స్పృహ కోల్పోయాడు. పక్కనే ఉన్న రైతులు సమయస్ఫూర్తితో సిపిఆర్ చేయడంతో తిరిగి స్పృహలోకి వచ్చారు. వెంటనే క్షతగాత్రుని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.